RNI NO.TELTEL/2023/90455

TV 4 తెలుగు

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్
7382966665
7382566600

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 127 శనివారం మార్చి1 2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# గజ్వేల్ లో ముందస్తు పులి ప్రసన్న హరికృష్ణ కు శుభాకాంక్షలు

-గజ్వేల్ లో ముందస్తు పులి ప్రసన్న హరికృష్ణ కు శుభాకాంక్షలు

-కల్లుగీత కులంలో పుట్టిన కలం మీద ప్రేమ

-అసిస్టెంట్ ప్రొఫెసర్ వృత్తిని త్యాగం

-విద్యార్థులకు ఉచితంగా బుక్స్ పంపిణీ

-కేవలం ఒక్క రూపాయితో ఆన్లైన్ క్లాసులు తన సొంత ఖర్చులతో మోటివేషన్ క్లాసులు

-తనకు వచ్చే జీతంలో 30% సమాజాభివృద్ధి కోసం నిజాయితీగా ఖర్చు పెట్టాడు

-పేదరికంతో కన్నులు తెరిచాడు

-పూలే అంబేడ్కర్లు ఆశించినట్టు కులాంతర వివాహం చేసుకున్న కుల నిర్మూలన వాది








మనప్రజాప్రతినిధి//గజ్వేల్: జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో,పులి ప్రసన్న హరికృష్ణ సార్ గెలుపు , ముందస్తు శుభాకాంక్షలు తెలుపుతున్న వారు, వర్గల్ మండల్, తరపున బనపురం వెంకటేష్, కమటం లకేష్, ఆంజనేయులు లింగ దేవగన్క నాగరాజు, బి నాగరాజు, కిచిగారు రమేష్, బందల స్వామి చరన్, తదితరులు ధీమా వ్యక్తం చేయడం, సార్ గురించి చెప్పుకుంటూ పోతే సగభాగాన్ని తన అర్ధాంగికి ఇచ్చిన స్త్రీవాది హరికృష్ణ పేరు తర్వాత వచ్చే కుల సూచికను కూడా వదులుకున్న సామ్యవాదిసామాజిక విప్లవకారులు పూలే అంబేడ్కర్లు ఆశించినట్టు కులాంతర వివాహం చేసుకున్న కుల నిర్మూలన వాది నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అట్టడుగు స్థాయిలో కల్లుగీత కులంలో పుట్టిన కలం మీద ప్రేమను పెంచుకున్న వాడు రాజ్యాధికారం కోసం పోరాడలేని జాతులు అంతరించిపోతాయని సైదాంతిక భూమికను ఈచ్చిన సర్వాయి పాపన్న గౌడ్ వారసుడు ఈ దేశ జనాభాలో మిమెంతో మాకు అంత అనే సామాజిక న్యాయ సూత్రాన్ని ప్రతిపాదించి ఆచరించిన అమరుడు మారోజు వీరన్నను బూటకపు ఎన్కౌంటర్ చేసిన మా కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలంలో గుండనపల్లిలో పేదరికంతో కన్నులు తెరిచాడు కాయ కష్టాలను శ్రమను నమ్ముకున్న వీళ్ళ కుటుంబం ఇవే తనకు ఆస్తిగా వారసత్వంగా ఇచ్చింది తండ్రి గీత కార్మికుడిగా,గల్ఫ్ కార్మికుడిగా కష్టపడుతూ కుటుంబం కోసం దృఢంగా నిలబడ్డాడు తండ్రి ధైర్యాన్ని పుణికిపుచ్చుకోని బీసీ హాస్టల్ లో చదువుకుంటూ పేదరికంతో దోస్తాన్ చేస్తూ కన్నీళ్లను కడగల్లను దిగమింగుతూ ఉస్మానియా యూనివర్సిటీలో(2005-07) బాటనీలో తన జ్ఞానంతో సీటు సంపాదించాడు 2008 లో జూనియర్ లెక్చరర్ గా తన అధ్యాపక వృత్తిలోకి అడుగు పెట్టాడు 19 సంవత్సరాల సర్వీస్ ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ వృత్తిని త్యాగం చేసి సామాజిక న్యాయ ఏజెండాతో కరీంనగర్ మెదక్ నిజామాబాద్ అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిలబడుతున్నాడు పేదరికంలో ఉన్న ప్రతి విద్యార్థికి కేవలం ఒక్క రూపాయితో ఆన్లైన్ క్లాసులు తన సొంత ఖర్చులతో మోటివేషన్ క్లాసులు ఇచ్చాడు విన్నర్స్ పబ్లికేషన్ స్థాపించి వివిధ నోటిఫికేషన్లకు ప్రిపేర్ అయ్యే పేద విద్యార్థులకు ఉచితంగా బుక్స్ పంపిణీ చేశాడు తనకు వచ్చే జీతంలో 30% సమాజాభివృద్ధి కోసం నిజాయితీగా ఖర్చు పెట్టాడు సమాజ పురోగమనములో ఉన్న విద్యావంతులు బుద్ధి జీవులు కనీస రాజకీయ సామాజిక సైద్ధాంతిక అవగాహన ఉన్న ప్రతి వ్యక్తి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రసన్న హరికృష్ణకు అండగా ఉండాల్సిన సామాజిక బాధ్యత కచ్చితంగా ఉంది ఎందుకంటే ఈ దేశంలో ఈ రాష్ట్రంలో లోకల్ బాడీ



ఎలక్షన్స్ నుండి పార్లమెంట్ వరకు జరిగే ఎన్నికల వరకు కూడా గెలుపు ఓటములను ప్రభావితం చేసే విధంగా డబ్బు, ఆల్కహాల్, పవర్ ఏరులై పారుతున్న సందర్భం ఇలాంటి కార్పొరేట్ మాఫియా, ఫ్యూడల్, ల్యాండ్ లార్డ్స్ మాఫియా, విద్య వైద్య మాఫియా ప్రజా జీవనాన్ని అన్ని విధాల చుట్టుముట్టిన సందర్భంలో ప్రసన్న హరికృష్ణ లాంటి ఒక విద్యావంతుడు విజ్ఞానవంతుడు గెలిస్తే రేపు రాబోయే తరాలకు కూడా నిజాయితీ గల నికార్సైన నిర్మాణాత్మకమైన నాయకులకు అందించినట్టు అవుతుంది